ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 30.07.2025 సమయం: 1230 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, అమెరికా అంతరిక్ష సంస్థ నాసాతో కలిసి జరపనున్న నిస్సార్ ఉపగ్రహ ప్రయోగం ఈ సాయంత్రం శ్రీహరికోట నుంచి చేపట్టనున్నారు.

2. వివిధ అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం నేపథ్యంలో రాజ్యసభ ఈ రోజు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది.

3. రష్యా తీరంలో పసిఫిక్ మహాసముద్రంలో ఈ ఉదయం భారీ భూకంపం రావడంతో సముద్ర తీరం వెంబడి అనేక చోట్ల సునామీలు వచ్చాయి.

4. దేశంలో అనేక ప్రాంతాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలియజేసింది.

-----------------------

**NASA-ISRO's NISAR:**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఈరోజు భూ పరిశీలన ఉపగ్రహం NASA-ISRO సింథటిక్ ఎపర్చర్ రాడార్ (NISAR)ను ప్రయోగించనుంది. దీనిని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి సాయంత్రం 5:40 గంటలకు GSLV-F16 రాకెట్ సహాయంతో ప్రయోగిస్తారు. ప్రయోగానికి కౌంట్‌డౌన్ నిన్న మధ్యాహ్నం 2:10 గంటలకు ప్రారంభమైంది. NISAR ఉపగ్రహం ఎటువంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా 24 గంటల పాటు భూగ్రహాన్ని మ్యాపింగ్ చేసే సామర్థ్యం కలిగి ఉంది. ప్రతి 12 రోజులకు ఒకసారి ఈ ఉపగ్రహం మొత్తం భూగోళాన్ని స్కాన్ చేసి భూమి ఉపరితలం

గురించిన వివరణాత్మక చిత్రాలను అందిస్తుంది, ఒక సెంటీమీటర్ కంటే తక్కువ పరిమాణంలో చిన్న మార్పులను కూడా ఈ చాయా చిత్రాల్లో చూడవచ్చు. ఈ ఉపగ్రహం బరువు ఎక్కువ కావడంతో సాధారణ PSLVకి బదులుగా GSLV ద్వారా NISAR ను సూర్య సంధాన ధ్రువ కక్ష్యలోకి ప్రవేశపెడుతున్నారు. భారత, అమెరికా అంతరిక్ష సంస్థల మధ్య మొదటి సారిగా హార్డువేర్ సహకారంతో ఈ ఉపగ్రహ ప్రయోగం జరుగుతోంది.

**NSD**

---------------------

**RS - ADJOURN**

వివిధ అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం నేపథ్యంలో రాజ్యసభ ఈ రోజు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు సభ సమావేశం కాగానే డిప్యూటీ చైర్మన్ హరివన్స్ జీరో అవర్ నిర్వహించేందుకు ప్రయత్నించగా వివిధ అంశాలపై చర్చ జరగాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు. బీహార్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణతో సహా వివిధ అంశాల పైన సభలో చర్చ జరగాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు తనకు వివిధ రాజకీయ పార్టీల నుంచి 18 వాయిదా తీర్మానం నోటీసులు అందాయని, అయితే నిబంధనల మేరకు వాటిని తిరస్కరించామని హరివంశ్ తెలియజేశారు. ఆపరేషన్ సిందూర్ పైన రాజ్యసభలో చర్చను పున ప్రారంభిస్తారని ఉపాధ్యక్షుడు చెప్పారు. సభ్యులు జీరో అవర్ నిర్వహణకు సహకరించాలని ఆయన కోరినప్పటికీ వారు పట్టించుకోకపోవడంతో సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

**NSD**

---------------------

**LS - OPERATION SINDOOR**:

ఆపరేషన్ సిందూర్ నిలిపివేయాలని ఏ ప్రపంచ నాయకుడు మన దేశాన్ని కోరలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోది స్పష్టం చేశారు. అమెరికా ఒత్తిడి కారణంగా భారత్, పాకిస్తాన్ తో కాల్పుల విరమణకి అంగీకరించిందన్న ప్రతిపక్షాల ఆరోపణలకు స్పందిస్తూ లోక్సభలో ఆపరేషన్ సింధూర్‌పై ప్రత్యేక చర్చకు సమాధానంగా ప్రధానమంత్రి ఈ విషయం చెప్పారు. తాము ఇంక దాడిని భరించలేమంటూ పాకిస్తానే భారత్ ని కాల్పుల విరమణ కోసం అర్థించిందని, పాకిస్తాన్ దాడి చేస్తే భారీగా స్పందించి తీరుతానని అమెరికా ఉపాధ్యక్షుడితో సంభాషణ సందర్భంగా మన దేశం స్పష్టం చేసిందని మోది

వెల్లడించారు. పెహల్ గాం ఉగ్రవాద దాడి అనంతరం భారత్ పాకిస్తాన్ కి దీటైన జవాబు ఇచ్చిందని ఆయన అన్నారు. ఏప్రిల్ 22వ తేదీన జరిగిన ఉగ్రవాద దాడికి కేవలం 22 నిమిషాల్లో భారత సాయుధ దళాలు ప్రతీకారం తీర్చుకున్నాయని, పాకిస్తాన్ అణ్వాయుధాల పేరిట చేసే బ్లాక్ మెయిల్ కు ఎట్టి పరిస్థితుల్లో తలవంచేది లేదని భారత్ ప్రపంచానికి తెలియచెప్పిందని ఆయన అన్నారు.

**NSD**

**---------------------**

**VAISHNAW - VANDE BHARAT**

మూడేళ్ల స్వల్ప కాలంలోనే దేశంలో అన్ని రాష్ట్రాల్లో వందే భారత రైలు సర్వీసులు కల్పించామని రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు.  లోక్సభలో ఈరోజు ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ మంత్రి, ప్రస్తుతం దేశంలో 144 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని చెప్పారు. ఈ రైలు సేవల గురించి సానుకూలమైన స్పందన లభించిన కారణంగా రాష్ట్రాల నుంచి మరిన్ని రైళ్ల కోసం డిమాండ్లు అందుతున్నాయని వైష్ణవ్ చెప్పారు. ప్రభుత్వం మధ్యతరగతి, తక్కువ ఆదాయ వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందువల్ల జనరల్ క్లాస్ కోచ్ లను కొద్ది సంవత్సరాల్లో పెంచామని మంత్రి చెప్పారు.

**NSD**

**---------------------**

**RS - MANIPUR PREZ RULE:**

మణిపూర్లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలల పాటు పొడిగించే విషయమై చర్చించేందుకు రాజ్యసభ కార్యకలాపాల సలహా కమిటీ రెండు గంటల సమయాన్ని కేటాయించింది. ఈ ఏడాది ఆగస్టు 13వ తేదీ నుంచి ఆరు నెలల పాటు రాష్ట్రపతి పాలన పొడిగించాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తుంది.

**NSD**

**---------------------**

**PREZ - WB, JHARKHAND VISIT**:

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ లలో ఇవాల్టి నుంచి మూడు రోజుల పాటు పర్యటిస్తారు. పశ్చిమ బెంగాల్లో తన పర్యటన సందర్భంగా ఆమె కళ్యాణి అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ తొలి స్నాతకోత్సవానికి హాజరవుతారు. జార్ఖండ్లో దేవ్ ఘడ్ ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవానికి కూడా రాష్ట్రపతి హాజరవుతారు. అనంతరం dhanbad లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్ - ఐఐటి 45 వ స్నాతకోత్సవం లో పాల్గొంటారు.

**NSD**

---------------------

## LS **EXPORTS:**

మనదేశంలో ఎగుమతులకు సంబంధించిన వ్యవస్థను పటిష్టం చేసేందుకు భారతీయ ఉత్పత్తులను బౌగోళిక పోటీకి దిటుగా మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అనేక విధాన చర్యలను ప్రకటించింది. లోక్సభలో లిఖితపూర్వక సమాధానం ఇస్తూ వాణిజ్య పరిశ్రమల మంత్రి జితిన్ ప్రసాద్... ప్రభుత్వం 20 కీలక దేశాలను గుర్తించిందని, వస్తువులు సేవలో ఆరు ఫోకస్ రంగాలను గుర్తించి ఎగుమతులను పెంపొందించేందుకు వీటిని ప్రాధాన్యతగా ఎంచుకుందని చెప్పారు.

**NSD**

---------------------

## MEA-SYRIA AID

సిరియా ప్రజలకు మన దేశం మానవతా సహాయ సామగ్రిని తరలించింది. కాన్సర్, రక్తపోటు మొదలైన సమస్యల చికిత్సకి ఉపయోగించే అత్యవసర ఔషధాలతో సహా అయిదు మెట్రిక్ టన్నుల సహాయ సామగ్రి పంపినట్లు విదేశాంగ ప్రతినిధి రందీర్ జైస్వాల్ సోషల్ మీడియా లో తెలియచేశారు.

**NSD**

---------------------

## REV. DAY. RUSSIA - EARTHQUAKE

రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పంలోని పసిఫిక్ తీరంలో ఈరోజు తెల్లవారుజామున శక్తివంతమైన భూకంపం సంభవించింది. ఈ భూకంపం మొదట 8.7 తీవ్రతతో భూకంపంగా నమోదైందని, అనంతరం మరింత తీవ్రతతో మరిన్ని ప్రకంపనలు వచ్చాయని అమెరికా భూగర్భ సర్వే సంస్థ తెలియచేసింది. జపాన్‌లో 2011 మెగా భూకంపం తర్వాత ఇటీవలి సంవత్సరాలలో అత్యంత శక్తిమంతమైన భూకంపాలలో ఒకటి అని సంస్థ పేర్కొంది. భూకంపం ప్రభావంతో మూడు సార్లు సునామీ అలలు రష్యా తీరం తాకినట్లు తెలుస్తోంది. తీరంలో అనేక లంగరు వేసి ఉన్న నౌకలు సునామీ వల్ల జలసంధిలోకి కొట్టుకునిపోయాయి. భూ ప్రకంపన కేంద్రం రష్యా తీరం సమీపంలో పసిఫిక్ మహా సముద్రంలో 19 కిలోమీటర్ల లోతులో ఉంది. భూకంపం తర్వాత పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం విస్తృత హెచ్చరికలు జారీ చేసింది. రష్యా, జపాన్ పసిఫిక్ ద్వీప దేశాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. జపాన్ లో కూడా ఉత్తర తీరప్రాంతాలలో 30 నుండి 40 సెంటీమీటర్ల ఎత్తులో సునామీ అలలు ఎగసిపడ్డాయి. ఇప్పటివరకు ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరిగినట్లు వార్తలు అందలేదని జపాన్ ప్రభుత్వం తెలియచేసింది.

**NSD**

---------------------

**J&K FORCES - TERRORISTS KILLED**

జమ్ముూ కాశ్మీర్లోని పూంచ్ సెక్టార్లో వాస్తవాధీన రేఖ గుండా మనదేశంలోకి చొరబడేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు ఉగ్రవాదులను భద్రత దళాలు ఈరోజు హతమార్చాయి. ఏప్రిల్ 22వ తేదీ నాడు జరిగిన పహల్ గాం దాడితో ప్రమేయం ఉన్న ముగ్గురు ఉగ్రవాదులను ఆపరేషన్ మహాదేవ్ లో భాగంగా హతమార్చిన అనంతరం సరిహద్దు జిల్లా అయిన పూంచ్ లో ఈరోజు ఈ ఎన్కౌంటర్ జరిగిందని ఆకాశవాణి జమ్ము విలేకరి తెలియచేస్తున్నారు.

**NSD**

---------------------

**IMD-WEATHER:**

ఈరోజు దేశంలో అనేక ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలియజేసింది. తూర్పు రాజస్థాన్, బీహార్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమ ఉత్తర్ ప్రదేశ్ లో అక్కడక్కడ ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. Madhya Pradesh లో నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల సాధారణ జనజీవనం అస్తవ్యస్తమైంది. Bhopal, Raisen Guna జిల్లాల్లో పరిస్థితి తీవ్రంగా ఉండడంతో సైన్యం రంగంలోకి దిగింది. Uttar Pradeshలో రాజధాని లక్నోతో సహా తూర్పు, పశ్చిమ రాష్ట్రాల్లో అనేక జిల్లాల్లో గత 24 గంటల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి, Bundelkhand, Vindhya Agra ప్రాంతాల్లో 18 జిల్లాల్లో అనేక చోట్ల వర్షాలు కురవనున్నాయి.

**NSD**

---------------------

**UTTARAKHAND- TIGER PROTECTION FORCE**

ఉత్తరాఖండ్‌లోని కార్బెట్ టైగర్ రిజర్వ్‌లో ఏర్పాటు చేస్తున్న టైగర్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో అగ్నివీర్ సైనికులను నేరుగా నియమించనున్నారు. నిన్న అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈ విషయం ప్రకటించారు. పులులను, వాటి ఆవాసాలను రక్షించడం, వేటను అరికట్టడం లక్ష్యంగా ఎనభై మంది యువజనులతో ప్రత్యేక దళాన్ని

నియమిస్తామని, శిక్షణ పొందిన వ్యక్తులు అటవీ ప్రాంతాలలో గస్తీ తిరిగి, పులుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటారని ముఖ్యమంత్రి చెప్పారు.

**NSD**

---------------------

**IMF – INDIA**:

2025-26 సంవత్సరాల్లో భారత్ లో 6.4% మేరకు పెరుగుదల ఉంటుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి IMF అంచనా వేసింది. అంతకుముందు ఏప్రిల్ లో ప్రపంచ ఆర్థిక అంచనా నివేదికలో 2025 లో 6.2% మేరకు, 2026 లో 6.3% మేరకు భారత్ వృద్ధిరేటు సాధిస్తుందని వేసిన అంచనాను ఐఎంఎఫ్ సవరించింది. ప్రపంచంలో అతి వేగంగా పెరుగుతున్న ప్రధాన అర్థ వ్యవస్థ భారత్ అని అంటూ IMF ఆర్థిక సంవత్సర గణాంకాలు ఆధారంగా కొత్త అంచనాలను ప్రకటించింది.

**NSD**

---------------------

**RS - ADJOURN**

Rajya Sabha has been adjourned till 12 noon following Opposition uproar over various issues. When the House assembled at 11:00 AM, Deputy Chairman Harivansh tried to run the Zero Hour but Opposition members created ruckus demanding discussion over various issues, including Special Intensive Revision of electoral roll in Bihar. He informed the House that he has received 18 adjournment notices from different political parties relating to various issues but the notices were rejected citing ruling. He also said that the Upper House will resume discussion on India's strong, successful and decisive Operation Sindoor in response to the terrorist attack in Pahalgam. Mr Harivansh appealed the member to take up Zero hour but they did not pay heed to his appeal following which, the House was adjourned till 12 noon.

**Parliament Team/1130 HRS.**

**GAURAV : PAWAN DPP 30.07.2025**

**VAISHNAW - VANDE BHARAT**

Railways Minister Ashwini Vaishnaw has said that all the states have been

covered with Vande Bharat train service in a short span of three years. In reply to a question in the Lok Sabha today, Mr Vaishnaw informed that currently 144 Vande Bharat are operational across the country. He said, the operational feedback of this train is very encouraging due to which more demands for such trains are generating from the states.

**(BYTE - ASHWINI VAISHNAW)**

Mr Vaishnaw said that the government is committed to the welfare of the middle class and low income group. He said, the number of general class coaches have increased in the last few years. The Minister informed that 70 per cent of the total 82 thousand coaches in trains are general and non AC coaches.

**(BYTE - ASHWINI VAISHNAW)**

**PARLIAMENT TEAM/MAIL/1152 HRS**

**GAURAV DP-II 30-07-2025**

**REV. DAY. RUSSIA - EARTHQUAKE**

A powerful 8.8-magnitude earthquake struck off the Pacific coast of Russia's Kamchatka Peninsula in the early hours today. According to United States Geological Survey, the quake, initially recorded as an 8.7 magnitude tremor which later upgraded, making it one of the strongest earthquakes in recent years surpassing all since Japan's 2011 megaquake.

According to the russian state news agency, three tsunami waves have hit the Russian port town of Severo-Kurilsk. The last of the three earthquakes damaged port infrastructure and pulled several moored ships out into the straits. The epicenter was located approximately 136 kilometers offshore at a depth of 19 kilometers, along the Pacific Ring of Fire, a region notorious for intense seismic and volcanic activity.

The Pacific Tsunami Warning Center issued widespread alerts following the earthquake. Tsunami warnings have been issued for Russia, Japan, and island nations across the Pacific. Waves as high as 3 to 4 meters were reported in parts of Russia's Kamchatka Peninsula, prompting urgent evacuations and official advisories to stay away from the coastline. **Tsunami alerts of varying levels have also been issued in parts of China, the Philippines, Indonesia, Guam, Peru and the Galapagos Islands off Ecuador.**

Japan has reported tsunami waves of 30 to 40 centimeters hitting northern coastal areas, with authorities warning of potentially larger waves to come. Along Japan's Pacific coast, waves up to 1 meter are expected. Japanese Chief Cabinet Secretary Yoshimasa Hayashi stated that no casualties or damage have been reported so far.

In Hawaii, officials ordered an immediate evacuation of large parts of Oahu, including Honolulu. Sirens sounded across the island, and the Honolulu Department of Emergency Management issued alerts.

The U.S. National Weather Service has issued tsunami advisories for parts of South Alaska and the Aleutian Islands.

**Hawaii Governor Josh Green has asked people to heed evacuation orders and stay calm while US President Donald Trump advised Americans to be on alert for tsunami warnings.**

**NEELAM/BISHAL/CB/NET/1031 HRS**

**SHUKLA: ABHISHEK MP-I**
**30.07.2025**
**FUR. REV ISRO - NISAR**

Indian Space Research Organisation will launch the NASA-ISRO Synthetic Aperture Radar (NISAR), an earth observation satellite, today. It will be launched from Satish Dhawan Space Centre, Sriharikota at 5:40 pm using the GSLV-F16 rocket. The countdown for the launch began yesterday at 2:10 pm. More from our correspondent:

**V/C- HENRY**

***The NISAR satellite is capable of mapping the Earth; day and night round-the-clock under any weather condition. Once in every 12 days the satellite will scan the entire globe to provide very detailed images of the Earth's surface capturing minute changes which are smaller than a centimetre. The much-anticipated launch of NISAR into the Sun Synchronous Polar Orbit is being carried out by GSLV instead of the usual PSLV as the satellite is heavier. NISAR is a unique Earth observation satellite and the mission marks the first hardware collaboration between the Indian and the US space agencies, with each providing a different radar system for the satellite. Henry, Akashvani News, Vijayawada.***

**HENRY/VIJAYAWADA/MAIL/0743**

**IMF - INDIA**

International Monetary Fund (IMF) has revised its forecast for India's economic growth to 6.4 percent for both 2025 and 2026. Earlier in its April 2025 World Economic Outlook, IMF had projected India's GDP growth at 6.2 percent for 2025 and 6.3 percent for 2026. Reaffirming India's position as the world's

fastest-growing major economy, IMF attributed the upward revision to a more benign external environment than anticipated in its April forecast. For India, projections are based on the calendar year, with the agency noting that India’s growth projections are 6.7 percent for 2025 and 6.4 percent for 2026 based on financial year data.

**RS - MANIPUR PREZ RULE**

The Business Advisory Committee has allotted two hours for consideration of resolution for extension of President rule in Manipur for a further period of six month with effect from 13th August 2025. Deputy Chairman of Rajya Sabha Harivansh announced this in Rajya Sabha today. Home Minister Amit Shah will move a statutory resolution in the Upper House in the ongoing Monsoon Session of Parliament to extend President’s Rule in the state. Manipur was placed under President’s Rule on 13th February this year following the resignation of Chief Minister N. Biren Singh.

**LS - EXPORT**

Government has said that it has introduced various policy measures and initiatives to strengthen India's export ecosystem and enhance the global competitiveness of Indian products. In a written reply in Lok Sabha today, Minister of State for Commerce and Industry Jitin Prasada said that the government has identified 20 countries of significance and six focus sectors each in goods and services to prioritise export promotion. He said, a meeting with officers of Indian Missions in these countries was held in January this year to discuss strategies for expanding exports. These countries include Australia, Bangladesh, Brazil, China, France, Germany, Japan, Russia and Singapore. The Minister said, India is actively engaged in negotiating and concluding comprehensive and balanced Free Trade Agreements with key global partners to enhance market access, strengthen supply chains, and boost export competitiveness. Mr Prasada noted that through these regular and strategic trade agreements, India is emerging as a reliable and resilient partner in the evolving global trade architecture.

**PREZ - WB, JHARKHAND VISIT**

President Droupadi Murmu will be on a three-day visit to West Bengal and Jharkhand beginning today. During her visit to West Bengal, President Murmu

will grace the first convocation ceremony of AIIMS, Kalyani in West Bengal. In Jharkhand, the President will attend the first convocation ceremony of AIIMS Deoghar. Later, she will attend the 45th convocation ceremony of IIT (Indian School of Mines), Dhanbad.